తిరుమలలో రద్దీ సాధారణం

శ్రీవారి దర్శనానికి 18గంటలు



ప్రజాశక్తి-తిరుమల: తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శనానికి భక్తులు రద్దీ సాధారణంగా ఉంది. ఆదివారం దర్శనానికి సుమారు 18 గంటల సమయం పడుతుందని టిటిడి అధికారులు తెలిపారు. 23 కంపార్ట్‌మెంట్లు నిండిపోగా టోకెన్లు లేని భక్తులకు 18 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని అధికారులు వివరించారు. శనివారం స్వామివారిని 63,932 మంది భక్తులు దర్శించుకోగా 25,862 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ.4.13 కోట్లు వచ్చిందని తెలిపారు.

పిఎస్ఎల్వి సి-56 రాకెట్ ప్రయోగం విజయవంతం

- కక్ష్యంలోకి చేరిన 7 సింగపూర్ ఉపగ్రహాలు
- ఇది పూర్తిగా వాణిజ్య ప్రయోగం



నింగిలోకి ఎగసిన పిఎస్ఎల్వి సి-56

ప్రజాశక్తి- సూళ్లూరుపేట: తిరుపతి జిల్లాలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ షార్ నుండి ఇస్రో ఆదివారం మరో వాణిజ్య పరమైన రాకెట్ ప్రయోగాన్ని విజయవంతంగా నిర్వహించింది. సరిగ్గా ఉదయం 6.31 నిమిషాలకు మొదటి ప్రయోగవేదికపై నుండి పిఎస్ఎల్వి సి-56 (పోలార్ సాటిలైట్ లాంచ్ వెహికల్) రాకెట్ ద్వారా సింగపూర్‌కు చెందిన డీఎస్-సార్ అనే ఉపగ్రహంతో పాటుగా మరో ఆరు నానో ఉపగ్రహాలను కూడా విజయవంతంగా కక్షలో నిలిపింది. సింగపూర్‌కు చెందిన వివిధ ప్రవేటు కంపెనీలకు సంబంధించిన నానో ఉపగ్రహాలలో వేలోక్స- ఏఎం , ఆర్కేడ్, స్కూబీ -2, న్యూలైన్, గాలాసియా-2, ఓఆర్బి-12 స్ట్రీడర్, ఈ ఆరు ఉపగ్రహాలను ప్రయోగించారు. పిఎస్ఎల్వి సిరీస్‌లో ఇది 58 వ ప్రయోగం. ఇప్పటివరకు 57 పిఎస్ఎల్వి రాకెట్లను ప్రయోగించడం జరిగింది. ఇస్రో ఇప్పటి దాకా 92రాకెట్లను షార్ నుండి ప్రయోగించింది. అలాగే 34 ఇతర దేశాలకు సంబందించిన 424 ఉపగ్రహాలను వాణిజ్యపరంగా ప్రయోగించడం జరిగింది. ఈ ప్రయోగ విజయంతో ఇస్రో ప్రయోగించిన విదేశాల ఉపగ్రహాల సంఖ్య 431కి పెరిగింది. పిఎస్ఎల్వి సి-56 ద్వారా ప్రయోగించిన 7ఉపగ్రహాల బరువు 422 కిలోలు కాగా అందులో ప్రధానమైన డీఎస్ సార్ ఉపగ్రహం బరువు 352 కిలోలు ఉంటుంది. పిఎస్ఎల్వి సి-56 ప్రయోగం జరిగిన తరువాత 19.30 నిమిషాలకు మొదటి ఉపగ్రహం డిఎస్ సార్ ఉపగ్రహాన్ని కక్షలో నిలపడం జరిగింది. అనంతరం మరో నాలుగు నిమిషాల వ్యవధిలో మరో 6 నానో ఉపగ్రహాలను కూడా మరో 3:30 నిమిషాలకు కక్షలో నిలపడంతో ఈ ప్రయోగం పూర్తిస్థాయిలో విజయవంతం అయినట్లు ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాధ్ ప్రకటించారు. ఇలాంటి వాణిజ్య పరమైన ప్రయోగాల వల్ల భారత్‌కు మంచి ఆదాయం సమకూరే అవకాశాలు ఉన్నాయి. ఆర్థికంగా భారత్ బలపడానికి కూడా ఇలాంటి ప్రయోగాలు దోహదపడుతాయి.

అంతరిక్ష పరిశోధనలో మరో చరిత్రకు ఇస్రో ముందడుగు

అంతరిక్ష వ్యర్థాల నిర్మూలనకే ఈ పరిశోధన...

అంతరిక్ష పరిశోధనలో ఎప్పటికప్పుడు కొత్త తరహా ప్రయోగాలు చేపడుతున్న ఇస్రో మరో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టింది. ఆదివారం ఉదయం జరిగిన పీఎస్ఎల్వీ సి- 56 రాకెట్‌లో డి ఆర్బిటింగ్ ఎక్స్పరిమెంట్ చేశారు. ఈ రాకెట్ నాలుగో దశ ఉపగ్రహాలను విడిచిపెట్టిన తర్వాత మరింత కిందికి దిగేలా ప్రణాళిక సిద్ధం చేసి ప్రయోగించారు. ఇటీవల అంతరిక్షంలో వ్యర్థాల సమస్య ప్రపంచ శాస్త్రవేత్తలకు సైతం ఇబ్బంది కలిగిస్తుంది. ఉపగ్రహాలను విడిచిపెట్టిన తర్వాత అదే ప్రాంతంలో నాలుగో దశ పరిభ్రమిస్తుండటం వల్ల లేదా ఒకేచోటే ఉండటం వల్ల ఆ మార్గంలో తిరిగే ఉపగ్రహాలకు అడ్డంగా ఏర్పడుతోంది. ఫలితంగా అంతరిక్షంలోనే కొన్నిసార్లు ఢీకొనడం ఉపగ్రహాల కాలపరిమితి ముందే తీరిపోవడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. దీన్ని కొంత అడ్డుకునేందుకు అంతరిక్ష పరిశోధకులు కొన్ని కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా పిఎస్ఎల్వి సి-56 రాకెట్ నాలుగో దశ పని పూర్తి అయిన తర్వాత కిందికి తీసుకొచ్చి భూమికి ఎటు చూసినా 300కిలోమీటర్ల దూరంలో చేరేలా పరిశోధన చేశారు. వత్తాకార కక్షలో ఇది ఆ స్థానంలో పరిభ్రమిస్తుంది. భూమి ఆకర్షణ శక్తికి దగ్గరగా ఉండటం వల్ల కొద్ది రోజులు తిరిగి పడిపోయే అవకాశం కూడా ఉంది. దీనివల్ల ఉపగ్రహాలకు అడ్డంకి లేకుండా ఉంటుందని శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు. శ్రీహరికోట షార్ నుంచి ఆదివారం ఉదయం పిఎస్ఎల్వి సి-56 ద్వారా సింగపూర్ దేశానికి చెందిన ఏడు ఉపగ్రహాలను వారు కోరుకున్న కక్షలోకి చేర్చడం ద్వారా ఇస్రో వాణిజ్య లాభాలను ఆర్జించింది. ఈ ఏడు ఉపగ్రహాల బరువు 442.5 టన్నులు మాత్రమే. తక్కువ బరువు గల ఉపగ్రహాలను ప్రయోగిస్తున్న కారణంగా కోర్ అలాన్ తరహాలో స్ట్రాపాన్లు లేకుండా ఈ రాకెట్‌ను నిర్మించి ప్రయోగించారు. కోర్ అలాన్ తరహాలో 17వ ప్రయోగం. ఇందులో సింగపూర్ దేశానికి చెందిన ఏడు ఉపగ్రహాలలో

డీఎన్-ఎస్ఆర్ ముఖ్యమైనది. సింగపూర్ లోని ఎస్‌టి ఇంజనీరింగ్ వారు దీన్ని రూపొందించారు. అక్కడి స్పేస్ ఏజెన్సీతో కలిసి రూపొందించిన ఈ ఉపగ్రహం రాత్రి పగలు స్పష్టమైన చిత్రాలు తీసి శాస్త్రవేత్తలకు పంపించే సామర్థ్యం కలిగి ఉంది. ఒక మీటరు రిజల్యూషన్‌తో ఫోటోలు తీయగలదు. ఈ ఉపగ్రహం సింగపూర్ దేశానికి సుదీర్ఘకాలం సేవలు అందిస్తుందని నమ్ముతున్నారు. ఈ ఉపగ్రహం బరువు 352 కిలోలు కాగా,దీన్ని రాడార్ ఇమేజింగ్ ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్‌గా అక్కడ శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. భూమి నుంచి 535 కిలోమీటర్ల లోఎర్త్ ఆర్బిట్‌లో డిఎస్-సార్‌తో పాటు మరో ఆరు ఉపగ్రహాలను ఒకేకక్షలో చేర్చారు. ఇందులో నాన్ యంగ్ టెక్నాలజికల్ యూనివర్సిటీ (ఎన్‌టియు)కు చెందిన ఆర్కేడ్, వెలాక్స్ ఏఎం, స్కూబ్-2 అనే ఉపగ్రహాలు ఉన్నాయి. ఇవి కాకుండా ఎలైనా ప్రైవేట్ లిమిటెడ్‌కి చెందిన ఓఆర్బి-12, స్ట్రైడర్, ఎన్‌యుఎస్‌కు

రాకెట్ ప్రయోగాన్ని చూడటానికి షార్ సెంటర్‌కి వచ్చిన విద్యార్థులు

ఈతకు వెళ్లి విద్యార్థి మృతి

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో

చంద్రగిరి మండలం రెడ్డివారిపల్లె సమీపంలోని స్వర్ణముఖి నది ఇసుక రీచ్‌కి తొవ్విన గుంతలో ఈతకు వెళ్లి విద్యార్థి మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. చంద్రగిరి సీఐ రాజశేఖర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వెంకట పద్మావతి మెడికల్ కళాశాలలో ఫిజియోథెరపీ రెండవ సంవత్సరం చదువుతున్న కార్తీక్ (19) ఆదివారం మధ్యాహ్నం ఆహ్లాదం కోసం స్నేహితులైన సంతోష్, మహబూబ్ బాషాలతో కలిసి ఈతకు వెళ్లాడు. చంద్రగిరి మండలం రెడ్డివారిపల్లె సమీపంలోని స్వర్ణముఖి నది ఇసుక రీచ్‌కి తొవ్విన గుంతలో లోతు తెలియక ఈత కొడుతూనే ఇసుకలో కూరుకుపోయాడు. స్నేహితులు కాపాడేందుకు ప్రయత్నించిన ఫలితం విఫలం చేశారు. స్థానికులు వచ్చి కార్తీక్‌ను వెలికితీయగా అప్పటికే కార్తీక్ మతి చెందాడు. విషయం తెలుసుకున్న చంద్రగిరి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం మతదేహాన్ని తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. మృతుడు కర్నూలు జిల్లా, డోన్‌కు చెందిన విద్యార్థిగా గుర్తించినట్లు చంద్రగిరి సీఐ రాజశేఖర్ వెల్లడించారు.

కార్తీక్ మృతికి కారకులను కఠినంగా శిక్షించాలి

కుటుంబానికి రూ.కోటి నష్టపరిహారం చెల్లించాలి: సిపిఎం

తిరుపతిటౌన్: చంద్రగిరి మండలం రెడ్డివారిపల్లి గ్రామంలోని ఇసుక రీచ్ గుంతలో పడి మృతి చెందిన మెడికల్ విద్యార్థి కార్తీక్ మృతికి కారకులైన వారిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని, మృతుని కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు ఆదివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. రైతులు ఇసుక రీచ్ వద్దని చెప్తున్నప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా లోతైన గుంతలు తువ్విన కారణంగా మెడికల్ విద్యార్థి కార్తీక్ ఈతకు వెళ్లి లోతు తెలీక ఇసుకలో కూరుకుపోయి మతి చెందాడని తెలిపారు. లోతైన గుంతలు ఉన్న ప్రాంతంలో కంచె, సూచిక బోర్డులు గానీ ఏర్పాటు చేయకపోవడం దారుణమన్నారు. ఎప్పటికైనా ధనదాహాన్ని వీడి రైతుల మాట ప్రకారం ఇసుక రీచ్‌లు ఆపాలని సిపిఎం కోరుతున్నదని అన్నారు.

చంద్రగిరి మండలంలో ఇసుక రీచ్‌లు నిలిపివేత: తహాశీల్దార్

చంద్రగిరి మండలంలోని నాగయ్యగారిపల్లి, రెడ్డివారిపల్లెలో ఇసుక రీచ్‌లను నిలిపివేస్తున్నామని చంద్రగిరి తహీల్దార్ శిరీష, సీఐ రాజశేఖర్ తెలిపారు. ఈసందర్భంగా తహాశీల్దార్ శిరీష మాట్లాడుతూ ఇసుక రీచ్‌లను నిలిపివేయాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు జారీ అవ్వడంతో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఇసుక రీచ్‌లోకి ఎవర్నీ అనుమతించడం లేదని, ఎవరైనా ఈనిబంధనను అతిక్రమించినట్లు అయితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెవిన్యూ అధికారులు, పోలీసులు ఇసుకరీచ్ వద్ద పర్యవేక్షించాలని తహాశీల్దార్ ఆదేశించారు.

విద్యార్థులకు ఆటంకం లేకుండా

రోడ్ల నిర్మాణం సాగాలి : సిపిఎం, సిపిఐ

ప్రజాశక్తి- తిరుపతిటౌన్: యూనివర్సిటీ మధ్యన రోడ్ల నిర్మాణం కాకుండా ఏదో ఒక వైపున రోడ్డు నిర్మాణం పూర్తిచేసి ట్రాఫిక్ కష్టాలను అధిగమించడానికి చేసే ప్రయత్నానికి తాము స్వాగతిస్తామని సిపిఎం, సిపిఐ నాయకులు ప్రకటించారు. ఆదివారం ఉదయం సిపిఎం, సిపిఐ జిల్లా నేతలు ఎస్వీ యూనివర్సిటీ విద్యార్థి నేతలతో కలిసి రోడ్ల నిర్మాణం జరిగే ప్రాంతాలను పరిశీలించారు. మాస్టర్ రోడ్ల నిర్మాణం పేరుతో గతంలో ఆమోదం పొందిన విధంగా ఒక రోడ్డు నిర్మించి యూనివర్సిటీ విద్యార్థులకు, అధ్యాపకులకు, విద్యా వాతావరణానికి ఆటంకం కలుగని రీతిలో రోడ్డు నిర్మాణం చేపట్టాలని మున్సిపాలిటీకి సూచించారు. యూనివర్సిటీ మధ్యలో మూడు, నాలుగు రోడ్లు వేయాలన్న ప్రతిపాదనలను విరమించుకోవాలని కోరారు. యూనివర్సిటీ మధ్యలో ఉన్న రోడ్లను మరింత వెడల్పు చేసి విద్యార్థులు, అధ్యాపకులకు తోడ్పడేటట్టుగా మెరుగుపరచవచ్చు అని సూచించారు. బిజెపి వంటి పార్టీలు చేస్తున్న ప్రచారాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని అన్నారు. తిరుపతి నగరం పెరుగుతున్న దష్ట్యా ట్రాఫిక్ కష్టాలు పెరుగుతున్న నేపథ్యంలో మరిన్ని రోడ్లు రావాల్సి ఉందని అన్నారు. ఈపేరుతో విద్యాసంస్థలు, వైద్యసంస్థలు వాటి ప్రత్యేకతలను కాపాడేటట్టుగా వ్యవహరించాలని, ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, కందారపు మురళి, సీపీఐ జిల్లా కార్యదర్శి పి.మురళి విద్యార్థి సంఘంనేతలు రవి, అక్బర్, ఉరుకుందు, ప్రసన్న, శివ తదితరులు పాల్గొన్నారు.

దిశ, నిర్భయ చట్టాలు ప్రచారానికే పరిమితం

ఐద్వా రాష్ట్ర ప్రధానకార్యదర్శి రమాదేవి

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో: దిశ, నిర్భయ చట్టాలు ప్రచారానికే పరిమితమయ్యాయని ఐద్వా రాష్ట్ర ప్రధానకార్యదర్శి డి.రమాదేవి ఆరోపించారు. హింస, డ్రగ్స్ వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్త పోరుజాత చిత్తూరు జిల్లాలో ప్రారంభమై తిరుపతి జిల్లా చంద్రగిరి టవర్‌క్లాక్ ఆదివారం రాత్రి 7గంటలకు వద్ద చేరుకుంది. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలి, డ్రగ్స్, మద్యం, మత్తు పదార్థాలను నియంత్రించాలని ముఖ్యఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తి జాత చిత్తూరులో ప్రారంభమైందని తెలిపారు. సోమవారం ఉదయం 9గంటలకు తిరుపతిలో వివిధ కాలనీ తిరుగుతూ మహిళా సమస్యలు అధ్యయనం చేస్తూ ఈ యాత్ర సాగుతుందని చెప్పారు. జాతాలో ఐద్వా రాష్ట్ర నాయకులు సావిత్రమ్మ, అలివేలు ఉన్నారు. జాతకు స్వాగతం పలికిన వారిలో ఐద్వా జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఎం.జయంతి, పి.సాయిలక్ష్మి, డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.జయచంద్ర, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రవి ఉన్నారు.

లక్ష్యాన్ని చేరుకుంటాం..!

ఇంటర్వ్యూ

ఆగస్టుకల్లా 23వేల ఇళ్లు పూర్తి

'ప్రజాశక్తి'తో హౌసింగ్ పీడీ వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ఆగస్టు నెలాఖరుకల్లా ప్రభుత్వం ఇచ్చిన డెడ్‌లైన్‌ను అధిగమిస్తామని తిరుపతి జిల్లా హౌసింగ్ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటేశ్వరరావు 'ప్రజాశక్తి'కి తెలిపారు. ప్రస్తుతం 18వేల 383 జగనన్న ఇళ్లు పూర్తి కావచ్చాయని, ఆగస్టు నెలాఖరుకల్లా 23వేల 227 పూర్తవుతాయని చెప్పారు. ఆయన మాటల్లోనే...

జిల్లావ్యాప్తంగా ఎనిమిది నియోజకవర్గాల్లో 72వేల 389 జగనన్న ఇళ్లు మంజూరయ్యాయి. తిరుపతిలో 19వేల 663 ఇళ్లు మంజూరు కాగా ఆగస్టు నాటికి 660 ఇళ్లు పూర్తి చేయాల్సి ఉందని, ప్రస్తుతం 505 ఇళ్లు పూర్తయ్యాయని చెప్పారు. అలాగే నగరిలో 3,250 ఇళ్లు మంజూరు కాగా 1615 టార్గెట్ అనుకోగా 1517 పూర్తయ్యాయి. చంద్రగిరి నియోజకవర్గంలో 10,944 మంజూరు కాగా ఇప్పటివరకూ 4,129 పూర్తయ్యాయి. సత్యవేడు ఆగస్టు ఆఖరికల్లా 6,253 పూర్తి కావాల్సి ఉండగా, ప్రస్తుతం 5,239 పూర్తయ్యాయి. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 60 శాతం పనులు పూర్తయ్యాయి. ఆగస్టు ఆఖరికల్లా 4,993 పూర్తవుతాయి. వెంకటగిరి నియోజకవర్గంలో 993 పూర్తి చేయాల్సి ఉండగా ప్రస్తుతం 887 పూర్తయ్యాయి. గూడూరు నియోజకవర్గంలో 1037 టార్గెట్ అనుకోగా 673 పూర్తయ్యాయి. సూళ్లూరుపేట నియోజకవర్గంలో 2,697 టార్గెట్ అనుకోగా 2,422 పూర్తయ్యాయి. జిల్లాలో నగరిలో 94 శాతం ఉండగా, సూళ్లూరుపేట 90, వెంకటగిరి 89శాతం, సత్యవేడు 84శాతం, చంద్రగిరి 83శాతంగా ఉందన్నారు. అత్యంత తక్కువగా శ్రీకాళహస్తి 60 శాతంలో ఉందన్నారు. ఎప్పటికప్పుడు డిఇలు, ఎఇలు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. వెంకటగిరి మొదట్లో సుందరమైన నగరంగా తీర్చిదిద్దామన్నారు. రామచంద్రాపురం మండలం రామాపురంలో విల్లాస్ వెనుక 120 మంది పేదలకు జగనన్న ఇళ్లు మంజూరయ్యాయని, కొన్నింట్లో గృహప్రవేశాలు చేశామన్నారు. ప్రస్తుతం అక్కడ మార్కెట్ ధర ప్రకారం అంకణం లక్షన్నరగా ఉందని చెప్పారు. 18 అంకణాలు 25 లక్షలపైనే ధర పలుకుతోందని చెప్పారు. శ్రీకాళహస్తిలో భూ సమస్య కొన్నిచోట్ల పెండింగ్‌లో ఉండటం వల్ల పనులు జాప్యం జరుగుతున్నాయి. ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్‌ను పూర్తి చేసుకుంటూ జిల్లాకు కేటాయించిన 72,389 ఇళ్లను పూర్తి చేస్తామని చెప్పారు.

మణిపూర్ అల్లర్లకు కేంద్రం బాధ్యత వహించాలి

శ్రీకాళహస్తిలో ర్యాలీ

ప్రజాశక్తి- శ్రీకాళహస్తి, తొట్టంబేడు: మణిపూర్ అల్లర్లపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బాధ్యత వహించాలని వామపక్ష, క్రైస్తవ నాయకులు డిమాండ్ చేశారు. శ్రీకాళహస్తి పాస్టర్స్ అసోసియేషన్, సీపీఎం, సిపిఐ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నుంచి శాంతియుత ర్యాలీ నిర్వహించారు. మణిపూర్లో బిజెపి ప్రభుత్వం మతతత్వ అల్లర్లు ప్రేరేపిస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు అంగేరి పుల్లయ్య ఆరోపించారు. ఇలాంటివి ప్రచార మాధ్యమాల్లో రాకుండా ఇంటర్నెట్ కూడా లేకుండా చేశారన్నారు. బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్‌తో కలసి మణిపూర్‌లో అల్లర్లు సష్టిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు నెలలుగా మణిపూర్‌లో గిరిజన మహిళలు అత్యాచారాలకు గురవుతున్నా, హత్య చేయబడుతున్నా మోడీ ప్రభుత్వం ఎందుకు మౌనం వహిస్తోందని ప్రశ్నించారు. ఇకనైనా కేంద్రం మణిపూర్‌లో అల్లర్లు ఆపకుంటే దేశ వ్యాప్త ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఫాస్టర్లు మైకేల్ బాబు, జీవమణి, సుందర్ రాజు, ఆంబ్రోస్, మణిబాబు, తిమోతి, కన్నలి రమేష్, మార్టిన్ బెంజిమెన్, సిపిఎం గంధం మణి, అన్వర్ బాషా, జనవిజ్ఞాన వేదిక సీనియర్ నాయకులు షరీఫ్, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

రేణిగుంట: మణిపూర్లో క్రిస్టియన్‌పై దాడిని ఖండిస్తున్నట్లు జెరూసలేం అపోస్తలిక్ ప్రార్థన మందిరం పాస్టర్ రెవరెండ్ చంద్రన్ డేవిడ్ పేర్కొన్నారు. ఆదివారం రేణిగుంట గ్రామపంచాయతీ పరిధిలోని పాత చెక్పోస్ట్ వద్ద గల జెరూసలెం అపోస్తలిక్ ప్రార్థన మందిరం నుండి రెవరెండ్ చంద్రన్ డేవిడ్ ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. అనంతరం మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. కార్యక్రమంలో సంఘస్తులు ఐజయ్య, పాస్టర్ అనిల్ రాజ్, క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.

రేణిగుంటలో మోకాళ్లపై నిరసన

విద్యుత్ కార్మికుల పోరాటానికి సిఐటియు మద్దతు

ప్రజాశక్తి- తిరుపతిటౌన్: విద్యుత్ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఆందోళనా కార్యక్రమాలకు సిఐటియు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నదని సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి కందారపు మురళి ప్రకటించారు. ఏఐటియుసి జిల్లా కార్యాలయంలో ఆదివారం నాటి ఉదయం జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యుత్తు సంస్థ పరిరక్షణకు సాగుతున్న పోరాటానికి ప్రజలు మద్దతునివ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి, ఐఎన్‌టియుసి, టిఎన్టియుసి తదితర కార్మిక సంఘాలతో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు. ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి ఎన్.డి.రవి అధ్యక్షత వహించగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకష్ణ, ఐఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు లేబూరి రత్నకుమార్, నరసింహప్రసాద్, టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబూరి సింధూజ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భూమన అభినయ్‌రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి- తిరుపతిటౌన్: తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి తనయుడు తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ తిరుపతి టార్చ్ బేరర్ భూమన అభినయ్ రెడ్డి పుట్టినరోజు ఆదివారం ఘనంగా నిర్వహించారు. తిరుపతి మున్సిపల్ కార్పోరేషన్ స్టాండిక్ కమిటి సభ్యులు, కార్పొరేటర్ ఎస్‌కే.బాబు ఆధ్వర్యంలో పేదలకు అన్నాదానం కార్యక్రమం చేశారు. స్థానిక ఎయిర్ బైపాస్ రోడ్డులో గల టీవీఎస్ షోరూం సర్కిల్‌లో 12వ వార్డు కార్పొరేటర్ ఎస్‌కే.బాబు, 13వ వార్డు కార్పొరేటర్ కోటూరు ఆంజనేయులు ఆధ్వర్యంలో 1000 మందికి అన్నదానం చేయడం జరిగింది. కార్పొరేటర్ ఎస్‌కే.బాబు మాట్లాడుతూ తిరుపతి అభివృద్ధికి కృషిచేస్తున్న యువ నాయకుడు జన్మదినం నగరంలో వాడవాడల నిర్వహించడం జరిగిందన్నారు. మాస్టర్‌ప్లాన్ రోడ్లు ఏర్పాటుచేసి ట్రాఫిక్ సమస్యను నివారించిన ఘనత అభినయ్‌రెడ్డికి దక్కిందన్నారు. డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ విచ్చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిల్లీస్ అంజి, నల్లాని బాబు, కుమార్, రాపూరు ప్రసాద్, అమర్నాథ్‌రెడ్డి కోటూరు శశి, చంద్ర, బిట్టి సాయి పాల్గొన్నారు.

అమెరికన్ ఐ హాస్పిటల్ ప్రారంభం

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: తిరుపతిలో నూతనంగా ఏర్పాటు చేసిన అమెరికన్ లేజర్ ఐ హాస్పిటల్‌ను తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. స్థానిక ఎయిర్ బైపాస్ రోడ్డు లోని రాస్ బిల్డింగ్ ఎదురుగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అత్యాధునిక వైద్యపరికరాలతో నూతన సాంకేతికతతో ఆపరేషన్ థియేటర్‌తో ఆసుపత్రిని ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. ఇప్పటికే గ్రేటర్ సిటీ హైదరాబాదులో అమెరికన్ ఐ ఆస్పత్రిని, ఆంధ్రప్రదేశ్లో విజయవాడ విశాఖపట్నం కర్నూల్ తదితర ప్రాంతాలతో పాటు తిరుపతిలో కూడా ఏర్పాటు చేయడం శుభపరిణామమన్నారు. నేత్ర శస్త్రచికిత్సలో అనుభవం గడించి, వేలాది ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించిన సంతోషకరమన్నారు. రోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆసుపత్రి సీఈవో డాక్టర్ రమేష్ చంద్ర మాట్లాడుతూ అత్యధిక వైద్యసేవలను తిరుపతి వాసులకి అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ఈ ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామన్నారు. అతి తక్కువఫీజులతో అందిస్తామని ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తిరుపతి కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, కార్పొరేటర్ శేఖర్ రెడ్డి, పలువురు వైద్యులు ప్రముఖులు పాల్గొన్నారు.

ఘనంగా ఎస్వీయూలో అభినయరెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-క్యాంపస్: ఎస్వీ యూనివర్సిటీలో తిరుపతి నగర డిప్యూటీ మేయర్ భూమన అభినయరెడ్డి జన్మదిన వేడుకలు వైఎస్సార్ విద్యార్థి విభాగం ఎస్‌వీ యూనివర్సిటీ అధ్యక్షులు ప్రేమ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్వీ యూనివర్సిటీ పరిపాలన భవనం వద్ద విద్యార్థులు, ఉద్యోగులు భారీ ఎత్తున హాజరై తిరుపతి నగర డిప్యూటీ మేయర్ భూమన అభినయరెడ్డి జన్మదిన వేడుకలు బాణసంచా పేల్చి, భారీ కేక్ కట్ చేసి అనంతరం దాదాపు 300 మంది పేదలకు అన్నదానం నిర్వహించారు. 23వ డివిజన్ కార్పొరేటర్ రామస్వామి వెంకటేశ్వర్లు, కొళ్లి రఘురామిరెడ్డి, మోహన్, అసోసియేట్ ప్రొఫెసర్ ఆచార్య రెడ్డి భాస్కర్‌రెడ్డి, టీచింగ్ అసోసియేషన్ కిషోర్ నాన్‌టీచింగ్ అసోసియేషన్ నాయకులు శ్రీనివాసరాజు, ట్రేడ్ యూనియన్ యూనివర్సిటీలో అధ్యక్షుడు మురళీరెడ్డి, కార్పొరేటర్ రామస్వామి, వెంకటేశ్వర్లు, హాస్టల్ ఎస్ఎంఆర్ అసోసియేషన్ నాయకులైన గౌతమి, గౌరీ, లోకేష్, వైఎస్సార్ విద్యార్థి విభాగం నాయకులు ముని, నరేష్, హరి, సాయి,హేమంత్, పవన్, కోవిద్, చంద్ర, గౌతమ్, రాకేష్, పవన్, హేమంత్, మొదలగు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎకనామెట్రిక్స్ కోర్సుతో ఉన్నత అవకాశాలు

ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని 2023-24 విద్యాసంవత్సరానికి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఏపీ పీజీ సెట్-2023 లో ఉత్తీర్ణత సాధించిన అర్థశాస్త్రం, మ్యాథమేటిక్స్, స్టాటిస్టిక్స్ విద్యార్థులు ప్రతిఒక్కరూ ఎకనామెట్రిక్స్ కోర్సు చేరుటకు అర్హులు. ఎకనామెట్రిక్స్ పూర్తిచేసిన వారికి ఉన్నతమైన అవకాశాలు ఉంటాయని విభాగాధిపతి ఆచార్య జేఏమ్ జే వినోదిని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఏపీ పీజీ సెట్ 2023లో అర్థ శాస్త్రం, స్టాటిస్టిక్స్, మ్యాథమేటిక్స్ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఎకనామెట్రిక్స్ విభాగంలోని అధ్యాపకులు అన్ని రకాల సదుపాయాలతో పాటు మంచి ఉన్నతమైన అవకాశాలు ఉంటాయని వెల్లడించారు. కేంద్ర సర్వీస్ పరీక్ష లైన ఐఏఎస్, ఐపీఎస్, ఐయిఎస్, ఆర్బిఐ, నాబార్డ్ ఇతర కేంద్ర సంస్థలలోని వివిధ ఉద్యోగాలకు ఎకనామెట్రిక్స్ ప్రామాణికం. ప్రస్తుతం రాష్ట్ర స్థాయిలో నిర్వహించే గ్రూప్-1 నోటిఫికేషన్‌లలో, గ్రూప్ 2, గ్రూప్ 3, ఉద్యోగాలు, ఎస్సై, పోలీస్ కానిస్టేబుల్, ఇతర పోటీ పరీక్షలలో ఎకనామెట్రిక్స్ ప్రధాన భాగంగా ఉంటుందని చెప్పారు. ఎకనామెట్రిక్స్ పీజీ చేసిన తర్వాత విద్యార్థులకు ఇంజనీరింగ్, పీజీ, డిగ్రీ, ఇంటర్ కళాశాలలో అర్థ శాస్త్రం బోధించడానికి మంచి అవకాశాలుంటాయన్నారు. ఇంజనీరింగ్, ఎంబీఏ, అగ్రికల్చర్, వెటర్నరీ వంటి పలు కోర్సుల్లో ఎకనామెట్రిక్స్ ఒక సబ్జెక్ట్ గా ఉంటుందన్నారు. కోర్సుల్లో చేరేందుకు మంచి అవకాశం ఉందని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఆర్థికశాస్త్రంతో మహిళా విద్యార్థినులకు ఉజ్వల భవిష్యత్తు

ప్రజాశక్తి-క్యాంపస్: తిరుపతిలోని స్థానిక శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం ఎంఏ కోర్సులో ఆర్థిక శాస్త్రంతో మహిళా విద్యార్థినులకు ఉజ్వల భవిష్యత్తు అని డాక్టర్ పి. మాధవి వెల్లడించారు. ఈ సందర్భంగా డాక్టర్ పి. మాధవి మాట్లాడుతూ ఎం.ఏ. (ఎకనామిక్స్) ఆర్థిక శాస్త్రం కోర్సులో 25 సీట్లు ఉన్నాయని వివరించారు. విద్యార్థినులకు ఆర్థిక శాస్త్రం కోర్స్ చదవడంవల్ల ఎన్నో ఉపయోగాలు, ఉన్నతమైన అవకాశాలు, ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. ఇతర అన్ని రకాల పోటీ పరీక్షలను రాయడానికి ఉపయోగపడుతుంది ఈ కోర్సును చదివినవారికి మేనేజ్మెంట్, ప్రభుత్వ, ప్రభుత్వేతర, స్వచ్ఛంద సంస్థలు తదితర రంగాలలో ఉన్నత ఉద్యోగాలను పొందే అవకాశం ఉంటుందని అన్నారు. విశ్వవిద్యాలయాలలో, మహిళా అధ్యయన కేంద్రాలలో బోధన సిబ్బందిగా, పరిశోధకులుగాఉద్యోగాలను పొందవచ్చు. ప్రత్యేకమైన తరగతి గదులు, డిజిటల్ తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్ సౌకర్యంతోపాటు పోటీ పరీక్షలకు ప్రత్యేకమైన తరగతులను, సదుపాయాలు ఉంటాయన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థినులు వివరాలకు ఫోన్‌నంబరు 9491387231 ను సంప్రదించాలని కోరారు.

భక్త కనకదాసు విగ్రహం ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఆధ్యాత్మిక క్షేత్రమైన తిరుపతి అలిపిరి ప్రాంతంలో శ్రీవారి పరమ భక్తుడిగా పేరుగాంచిన భక్త కనకదాసు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర కురబ సంఘం అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు రాష్ట్ర ప్రభుత్వాన్ని, టీటీడీ ఉన్నతాధికారులను విజ్ఞప్తి చేశారు. ఆదివారం తిరుపతి నగర పరిధిలోని యూత్ హాస్టల్‌లో కురబ సంఘం మేధావి ఫోరం సభ్యులు, జిల్లా నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి నగరంలో భక్త కనకదాసు భవన నిర్మాణం కోసం మూడు ఎకరాల స్థలాన్ని మంజూరు చేయాలని, నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఐదు కోట్ల నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మేధావి ఫోరం సభ్యులు ఐఆర్ఎస్ అధికారి యాదగిరి, ప్రగతి ఆర్గనైజర్ కె.వి.రమణ, సిఐ లీలారాణి, మాజీ జిల్లా కురవ సంఘం అధ్యక్షులు రామచంద్రయ్య, తిరుపతి జిల్లా కురవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రమేష్ కర్మక్రియలకు పులివర్తి నాని

ప్రజాశక్తి-యర్రావారిపాలెం: చింతగుంట పంచాయతీ పసుపులేట వారిపల్లి కు చెందిన ఉపాధ్యాయుడు, టిడిపి సీనియర్ నాయకులు రమేష్ కర్మ క్రియలకు చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆదివారం హాజరై రమేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతో కాలంగా టిడిపి అభివృద్ధికి కృషి చేసి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారని కొనియాడారు. కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దాసుకుప్పం బైపాస్ వెడల్పు కుదిస్తాం

- సమావేశంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

ప్రజాశక్తి-నాగలాపురం: దాసుకుప్పంలో ప్రతిపాదిత బైపాస్ రోడ్డు నిర్మాణం 150 అడుగుల నుంచి 100 అడుగులకు తగ్గిస్తామని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. ఆదివారం కస్తూరినాయుడుకండ్రిక దుర్గాదేవి అమ్మవారి ఆలయ ప్రాంగణం వద్ద భూ పరిహారం చెల్లింపు , రైతుల సమస్యలపై రోడ్లు భవనాలశాఖ డీఈ అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ బైపాస్ రోడ్డు వెడల్పు తగ్గింపు అంశానికి సంబంధించి ఇప్పటికే ఉన్నతాధికారులతో చర్చించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే రోడ్డు వెడల్పు తగ్గింపునకు ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించినట్టు ఆయన చెప్పారు. దాసుకుప్పం బైపాస్ రోడ్డు నిర్మాణంలో భూనిర్వాసితులకు నష్టం వాటిల్లకుండా అన్నివిధాలా ఆదుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. బైపాస్ రోడ్డు నిర్మాణం త్వరితగతిన పూర్తి అయ్యేట్లు రైతులందరూ సహకరించాలని ఆయన కోరారు. దాసుకుప్పం తమిళనాడుకు సరిహద్దులు ఉండటంతో ఇక్కడ బైపాస్ రోడ్డు ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. బైపాస్ రోడ్డుకు రెండు దశాబ్దాల క్రితమే బీజం పడ్డా ఇంతకాలం కార్యాచరణలోకి రాలేదన్నారు. అయితే తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత దాసుకుపం బైపాస్ రోడ్డు నిర్మాణంపై దష్టి సారించడంతోపాటు నిధులు మంజూరు కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వినతులు సమర్పించిన విషయాన్ని ఆయన ప్రస్తా వించారు. ఈ నేపథ్యంలోనే రోడ్డు నిర్మాణానికి గాను ప్రభుత్వం రూ.26 కోట్లను మంజూరు చేసినట్టు ఆయన పేర్కొన్నారు. భూ నిర్వాసితుల సహకరిస్తే దాసుకుప్పం బైపాస్ రోడ్డు నిర్మాణం సంబంధించి చిరకాల ప్రజల ఆకాంక్ష నెరవేరుతుందన్నారు. భూ పరిహారం చెల్లింపు, ఇతర సమస్యలను ప్రస్తావించారు. ప్రస్తుతం సురుటుపల్లి, దాసుకుప్పం ప్రాంతంలో భూముల విలువ అధికంగా ఉన్నందున సెంటు లక్ష రూపాయలు పరిహారంగా చెల్లించాలని రైతులు పలువురు డిమాండ్ చేశారు. అలాగే 10, 20 సెంట్లు భూములు కోల్పోయిన సన్నకారు రైతులకు ప్రత్యామ్నాయంగా ఇంటి స్థలాలు కేటాయించాలని కోరారు. అయితే దీనిపై రోడ్లు భవనాల శాఖ అధికారులు స్పందిస్తూ ప్రభుత్వం నిర్దేశించిన మేరకు భూ పరిహారం చెల్లించడం జరుగుతుందన్నారు. ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయింపు అంశాన్ని ఉన్నతాధికారితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం హామీ ఇచ్చారు. కార్యక్రమానికి మండల కన్వీనర్ అపరంజి రాజు, సురుటుపల్లి ఆలయ ఛైర్మన్ ఏఎంసీ బాలాజీ రెడ్డి, నాగలాపురం సర్పంచ్ సుధా చిన్న దొరై,ఎంపీపీ సింధు శ్యామ్, ఎంపీటీసీలు బాలయ్య, చిత్ర, రఘు, సర్పంచులు కాంతమ్మ సుబ్రహ్మణ్యం, సురుటుపల్లి ఆలయ సభ్యులు సురేష్, మాజీ సభ్యులు జయప్రకాష్, రోడ్లు భవనాలు శాఖ ఏఈ ఇజ్రాయిల్, వీఆర్వో నాగభూషణం పలువురు భూనిర్వాసితులు పాల్గొన్నారు.

సుబ్బమ్మ కుటుంబానికి ఎమ్మెల్సీ సాయం

ప్రజాశక్తి-రేణిగుంట: రేణిగుంట మండలంలోని కరకంబాడి పంచాయతీ గొల్లపల్లి గ్రామానికి చెందిన రాము భార్య కర్మక్రియల సందర్భంగా ఆదివారం సిపాయి భరోసా కింద ఎమ్మెల్సీ, రష్ హాస్పిటల్ అధినేత డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం 40 రకాల నిత్యావసర సరకులు అందించారు. కార్యక్రమంలో డాక్టర్ బాబు, కరకంబాడి సర్పంచ్ ఈశ్వరమ్మ, నాయకులు గోపాల్ రెడ్డి, ముని రెడ్డి, సుబ్రహ్మణ్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

ప్రజాశక్తి-గూడూరు: రెండో పట్టణ సీఐ వెంకటేశ్వరరావు కోర్టు సెంటర్‌లో ఆదివారం వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వాహనాలను తనిఖీ చేస్తున్నామని తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా వాహన ధ్రువీకరణ పత్రాలను కలిగి ఉండాలని సూచించారు. మైనర్‌లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. నియమ నిబంధనలను అనుసరించి వాహనదారులు వాహనాలు నడిపితే చాలావరకు రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు.

నేడు కలెక్టరేట్ ఎదుట ధర్నా జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-వెంకటగిరి: కాసిపేట సీఐటీయూ కార్యాలయం వద్ద సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా విజయవంతం చేయాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేశారు. సిపిఎం ఆర్గనైజర్ వడ్డీపల్లి చెంగయ్య మాట్లాడుతూ కడప ఉక్కు పరిశ్రమపై కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా రాయలసీమ జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నాలు జరుగుతున్నాయని తెలిపారు. జయప్రదం చేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు. కార్యక్రమంలో సిఐటియు, సిపిఎం కార్యకర్తలు కష్ణయ్య, వెంకటేశ్వర్లు, చెంచురత్నం, కత్తి రామయ్య , చిన్న, ఏడుకొండలు, సిద్దయ్య, రాజయ్య, సీనయ్య, వెంకటేశ్వర్లు, చెంచయ్య పాల్గొన్నారు.

ఇస్రో శాస్త్రవేత్తలకు శ్రీసిటీ ఎండీ అభినందనలు

ప్రజాశక్తి-వరదయ్యపాలెం: పీఎస్ఎల్వీ సీ-56 రాకెట్ ప్రయోగం విజయవంతం అయినందుకు శ్రీసిటీ వ్యవస్థాపక నిర్వాహక సంచాలకులు డా. రవీంద్ర సన్నారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రయోగంతో విదేశాలకు చెందిన మొత్తం ఏడు ఉపగ్రహాలను నిర్ణీత కక్ష్యల్లోకి పంపడంలో విజయం సాధించినందుకు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) అధ్యక్షులు కే. సోమనాథ్‌కు, షార్ డైరెక్టర్ రాజరాజన్‌కు, షార్ శాస్త్రవేత్తలకు, ఇతర ఉద్యోగులకు ఆయన అభినందనలు తెలిపారు.

రైతులకు అందుబాటులో జీలుగలు

ప్రజాశక్తి-నాయుడుపేట: రాబోయే రబీ సీజన్‌కు రైతులకు అవసరమైన జీలుగలు మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని ఏవో గణేష్ తెలిపారు. కావాల్సిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా కోరారు.

జనసంద్రంగా 'డాలర్స్' వార్షికోత్సవం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపార సంస్థ డాలర్స్ గ్రూప్ పదో వార్షికోత్సవ సంబరాలు ఆదివారం చంద్రగిరి కోట వద్ద వైభవంగా నిర్వహించారు. వేడుకలకు చంద్రగిరి, తిరుపతి, శ్రీకాళహస్తి నియోజకవర్గాల నుంచి పార్టీలకతీతంగా నాయకులు, ప్రజలు, యువత వేలాదిగా హాజరయ్యారు. తాజాగా శుక్రవారం ఆయన పుట్టిన రోజు పేద ప్రజలకు బంపర్ ఆఫర్‌గా సబ్సీడీతో కూడిన పెట్రోల్ అందించి ప్రభుత్వాలకు అసాధ్యం అనుకున్న దాన్ని సుసాధ్యం చేసి దేశం మొత్తం ఆయనపై చూపు పడింది. వెలకట్టలేని అభిమానం పెరిగింది. ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. ఇందులో భాగంగా వార్షికోత్సవ వేడుక జనసంద్రంగా మారింది. డాలర్స్ గ్రూపు అధినేత, యువ నాయకుడు దివాకర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమం అనంతరం దివాకర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ గడిచిన పదేళ్లుగా అంచలంచెలుగా ఎదిగి డాలర్స్ గ్రూప్ ఈ స్థాయికి చేరిందన్నారు. ఈ ప్రయాణంలో కష్టమర్ల నుంచి చిన్న ఫిర్యాదు లేకుండా తమ సంస్థ ముందుకు వెళుతోందని గుర్తు చేశారు. వ్యాపారంలో ముందుకు వెళ్లడమే కాకుండా నిరంతరం సేవా కార్యక్రమాల్లోనూ డాలర్స్ గ్రూప్ ముందుంటుందని దివాకర్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతానికి ప్రజలకు, సమాజానికి నావంతు సేవ చేస్తున్నాను. ప్రజలు శ్రేయోభిలాషులు ఆశిస్తే భవిష్యత్తులో నిర్ణయం తీసుకుంటానని అన్నారు. అన్ని పార్టీల నుంచి తనకు ఆహ్వానం ఉందని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. కార్యక్రమం నిర్వహణలోనూ ఎన్నో బెదిరింపులు ఎదురయ్యాయని, తాను వాటిని పట్టించుకునే వ్యక్తిని కాదని, ఇప్పటివరకు రాజకీయాలకు సంబంధం లేకుండానే ముందుకు వెళుతున్నానని అన్నారు. వైసిపి, టిడిపి, బిజెపి, వామపక్ష పార్టీలకు చెందిన పెద్ద సంఖ్యలో నేతలు ఈ వార్షికోత్సవ వేడుకలకు హాజరయ్యారు. జబర్దస్త్ టీమ్ చేసిన కామెడీ షో ఎంతగానో అలరించింది.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

ప్రజాశక్తి-గూడూరు రూరల్: విద్యతోపాటు క్రీడల్లో రాణిస్తే విద్యార్థులు ఉన్నత స్థానానికి చేరుకోవచ్చని గూడూరు డీఎస్పీ ఎం.సూర్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో అల్లూరు ఆదిశేషారెడ్డి రోటరీ ట్రస్టు గేమ్స్ అండ్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో జరిగిన అంతర పాఠశాలల క్రికెట్ పోటీలలో విజేతలకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు, సేవా సంస్థలు క్రీడలకు అధిక ప్రాధాన్యత కల్పించడం చాలా సంతోషంగా ఉందన్నారు. క్రీడలతో శారీరక ధారుఢ్యంతోపాటు మానసిక వికాసం కలుగుతుందన్నారు. క్రీడలతో విద్యార్థుల్లో పోటీతత్వం పెరుగుతుందన్నారు. నాయకత్వ లక్షణాలను అలవర్చుకుంటారన్నారు. జీవితంలో ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కొంటారన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, స్కూళ్ల యాజమాన్యం విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించేలా చిన్న వయసు నుండే విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించారు. క్రీడా పోటీలను నిర్వహించిన రోటరీ క్లబ్, గూడూరు క్రికెట్ క్లబ్ సభ్యుల సేవలను కొనియాడారు. అనంతరం అంతర పాఠశాలల క్రికెట్ టోర్నమెంట్ విన్నర్స్ జట్టు శ్రీచైతన్య స్కూల్, రన్నర్స్ జట్టు లిటిల్ ఏంజల్స్ పబ్లిక్ స్కూల్ జట్ల సభ్యులకు ట్రోఫీలు అందించారు. కార్యక్రమంలో జిల్లా క్రికెట్ అసోసియేషన్ సభ్యులు, రోటరీ పాస్ట్ గవర్నర్ కొణిదెల మునిగిరీష్, రొటేరియన్ దశరధరామిరెడ్డి, మయూరి శ్యామ్ యాదవ్, నాగేశ్వరరావు, లవ కుమార్, పలువురు రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

రణధీరపురంలో వైద్యసేవలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): చంద్రగిరి నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం తన బాధ్యత అంటూ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రజారోగ్య పరిరక్షణ పరమావధిగా చేపట్టిన మెడికల్ క్యాంప్ ఆదివారం రణధీరపురం గ్రామపంచాయతీలో ప్రారంభమైంది. పంచాయతీ బాధ్యులు పీఎం లక్ష్మీనారాయణ, పంచాయతీ అధ్యక్షులుగా ఎన్నికైన రజాక్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపును నిర్వహించారు. 1004 మంది ప్రజలు స్వచ్ఛందంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారని లక్ష్మీనారాయణ తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లెమొగ్గల ఉమాపతి, వార్డు మెంబర్లు, పంచాయతీ కార్యదర్శి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చెవిరెడ్డిని కలిసిన రమేష్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మంగళం పరిధిలోని తిరుమల నగర్ గ్రామపంచాయతీకి నూతన అధ్యక్షుడిగా నియమితులైన మొదలియార్ రమేష్ ఆదివారం పంచాయతీ సీనియర్ వైసిపి నాయకులు గుండ్రాజు శివశంకర్ రాజు ఆధ్వర్యంలో నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని కలిసి కతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివద్ధి కోసం అందరిని కలుపుకొని శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. శ్రావణ్, మోహన్, దయాకర్, రాము, రమణ, రవి, గురవయ్య, శరవణ, శివ, చలపతి, మునిబాబు పాల్గొన్నారు.

జగనన్న కాలనీల్లో అరకొర నిర్మాణాలు

ప్రజాశక్తి-గూడూరు రూరల్: జగనన్న కాలనీల్లో అరకొర నిర్మాణాలే దర్శనమిస్తున్నాయని.. వైసీపీ నాయకుల జేబులు నింపేలా ఉందని ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ తెలిపారు. పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు ఫెయిల్యూర్ ఆఫ్ జగనన్న కాలని పేరిట గత రెండు రోజులుగా జగనన్న కాలనీలు సందర్శించిన అనంతరం గూడూరు జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గాంధీనగర్ ప్రాంతంలో ఏర్పాటైనా జగనన్న కాలనీలో వైసీపీ నాయకులే కాంట్రాక్టర్ల అవతారం ఎత్తి కనీస నాణ్యత ప్రమాణాలు పాటించకుండా అరకొర నిర్మాణాలను చేశారన్నారు. పట్టణ అధ్యక్షులు ఇంద్రవర్ధన్, కార్యదర్శులు అవినాష్, శివకుమార్, నాయకులు శంకర్, శ్రీనాథ్, సాయి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక విధానాలు వద్దు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : రైతు వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోకుంటే బీజేపీని గద్దె దింపుతామని కార్మిక, కర్షక, రైతు సంఘాల నాయకులు హెచ్చరించారు. విజవాడలో కార్మిక, కర్షక సంఘాల నాయకులు సమావేశమయ్యారు. ట్రేడ్ యూనియన్ కో-ఆర్డినేషన్ సెంటర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాలేటి రామచంద్ర పాల్గొన్నారు. ఆ సదస్సులో ఆయన మాట్లాడుతూ 140 కోట్ల ప్రజానీకానికి ఆహార భద్రత ను సమకూర్చడమే కాక పరిశ్రమ రంగానికి అవసరమైన పత్తి, పొగాకు చెరుకు మున్నగు వాణిజ్య పంటలు లతో పాటు ఆహార ఉత్పత్తులను సమకూరుస్తున్నామనీ, అయినా భారత రైతాంగానికి సామాజిక న్యాయం జరగడం లేదని వాపోయారు. మణిపూర్ జరుగుతున్నటువంటి మారణ హోమానికి మోడీ సమాధానం చెప్పాలని కార్మిక కర్షక రైతు రాష్ట్ర సదస్సులో తీర్మానించారు. ఈ కార్యక్రమంలో జాతీయ రైతు సంఘ నాయకులు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఆధ్యాత్మిక అవధూత మాసపత్రిక ఆధ్వర్యంలో స్థానిక బాబు అగ్రహారం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. విశ్రాంత ఉపాధ్యాయులు చిట్టత్తూరు రామకష్ణయ్య, శిబిరాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 14 విభాగాలకు చెందిన డాక్టర్లు శిబిరంలో పాల్గొని సుమారు 800 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులను అందించారు. అవధూత ఎడిటర్ ఆనందరెడ్డి పాల్గొన్నారు.

ముదిరాజులకు రాజ్యాధికారం కావాలి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ముదిరాజ్ సామాజిక వర్గానికి రాజ్యాధికారం కావాలని ఆ సామాజిక వర్గం నాయకులు అభిప్రాయపడ్డారు. స్థానిక మహేష్ కళ్యాణ మండపంలో ఆదివారం శ్రీకాళహస్తి నియోజకవర్గం ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నేతలు మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ముదిరాజు కులస్తులు 20 వేల మంది ఉన్నారన్నారు. వారికి రావాల్సిన పదవులు దక్కడం లేదని, అన్ని రాజకీయ పార్టీలు ముదిరాజులకు సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రత్యక్ష పదవులతో పాటు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని కోరారు. ముదిరాజ్ కులస్తులు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఐక్యమత్యమే ధ్యేయంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. త్వరలో ముదిరాజ్ కమిటీలు ఏర్పాటు చేసి భవిష్యత్తులో అనేక సేవా కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎ కన్నయ్య. పి బత్తినయ్య. వెంకటరమణయ్య. పూల ఆనంద్. చిట్టేటి చిన్నా, కోటేశ్వరరావు, గోవిందస్వామి. వెంకట కష్ణయ్య, ఆకుల గురుమూర్తి, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీదే అధికారం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీయే అధికారం చేపట్టాలని ప్రజలు మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారని కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతామోహన్ అన్నారు. ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా తిరుపతి నగర పరిధిలోని దాసరి మఠం, ఎస్టివీనగర్, ఎంఆర్ పల్లి, ఎస్వీ నగర్ ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఆవశ్యకతను వివరిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్ర అభివద్ధికి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతోనే సాధ్యమవుతుందని చింతా మోహన్ వివరించారు. 2014తో పోలిస్తే కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఆదరాభిమానాలు పెరిగాయన్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ 2024 ఎన్నికల్లో దేశవ్యాప్తంగా తమ సత్తా చాటుతుందన్నారు. కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి యార్లపల్లి గోపి, ఎన్ఎస్ యుఐ తిరుపతి అధ్యక్షులు షేక్ జావేద్, యూత్ కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ గౌడ్, మహేష్, గోపి, ఎస్సీ సెల్ నాయకులు పూతలపట్టు ప్రభాకర్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు తేజోవతి, మునిశోభ, శాంతి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-గూడూరు టౌన్: విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఆగస్టు 21వ తేదీ నిర్వహించనున్న ఏపీఎన్జీవోఎస్ అసోసియేషన్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని అసోసియేషన్ నెల్లూరు జిల్లా నాయకులు కోరారు. ఆదివారం గూడూరులోని ఎన్జీవో కార్యాలయ ప్రాంగణంలో ఆ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మన్నెపల్లి పెంచలరావు, జిల్లా కార్యదర్శి నాయుడు వెంకటస్వామి, గూడూరు తాలూకా కార్యవర్గ సభ్యులను కలిశారు. రాష్ట్ర మహాసభలకు ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బండారుపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి గాదిరాజు రామ కష్ణ, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్. ఎన్. ఆంజనేయ వర్మ తాలూకా అధ్యక్షులు ఎస్.వి. శ్రావణ్ కుమార్, కార్యదర్శి ఓ. తనూజ్ కుమార్, అసోసియేట్ అధ్యక్షులు ఎస్. నాగరాజ కుమార్, కోశాధికారి ఎన్. అశోక్, కార్యవర్గ సభ్యులు ఖాదర్ భాష, శివకుమార్ రెడ్డిలు పాల్గొన్నారు.